# రామయ్యాబంక్ లో గాలి!

★ తూలికా భూషణ్ ★

మానవ మనస్తత్వం వివిధ విధాల వింతపోకడలు పోతూ ఉంటుంది. ఒకరకం మనస్తత్వాన్ని చిత్రించడానికి ప్రయత్నం చేస్తాను.

* * *

అదొక పెట్రోల్ బంక్. ఆధునాతనమైన బంకులలో మోటార్ బండ్ల టైర్లలో విద్యుచ్ఛక్తి యంత్రమొకటి గాలి పూరిస్తుంది. ఇప్పుడు ఈ సేవచేసినందుకు రుసుమేమీ తీసుకోరు కాని మొదట్లో ఈ విధంగా గాలి పూరించడానికి కొంత డబ్బు తీసుకొనేవారు ఈ యంత్రంవల్ల బుగ్గ గూళ్ళల్లోంచి ఎముకలు ఊడిపడే దాక పంపు కొట్టవలసిన బాధలేదు పదహారంగుళాల కైవారం కల దండలు, నలభై ఎనిమిది అంగుళాల చుట్టు కొలత ఉన్న ఛాతీ ఉన్న ఆసామీని బ్రతిమాలుకుని, ఆ పెద్దమనిషి కటాక్షించి, బీడీ పారేసి తయారై వచ్చేదాకా ఎదురుచూడవలసిన అవసరమూలేదు,

అయితే గాలి విక్రయంకాదు ఆ బంకుల ప్రధాన వ్యాపారం—పెట్రోలు విక్రయమే. మందులమ్మే అంగడిలో సువాసన ద్రవ్యాలమ్మినట్లు.

ఆ బంక్ యజమాని ఈ విషయం గురించి సునిశితంగా ఆలోచించి, చివరికొక నిశ్చయానికి వచ్చారు. పెట్రోలు కొనుక్కొందుకు కార్లు వస్తాయి. కాని కేవలం గాలి కొనుక్కొందుకు కాదుకదా! గాలివిక్రయంవల్ల లభించేంది పాయలు సంపాదనంత.

పెట్రోలు మాత్రమే కొనుక్కొంటే గాలి ఉచితంగా పూరిస్తానని ఆయన ప్రకటించాడు.

అయితే పెట్రోలు కొనుక్కునే ప్రతి కారుకూ గాలి అవసరం ఉండని కారణంచేత ఈ సంగతి క్రమక్రమంగా కాని ఊరంతా పొక్కలేదు

పైగా పెట్రోలు కొనుక్కునే సమర్థతగల ఆసాములకు గాలికిచ్చే డబ్బులేపాటి?

మొదట అందరికీ విక్రయం కొంత వింతగా తోచినమాట వాస్తవం. అప్రయత్నలబ్ధమైన సిరి అనుమాన హేతువేకాని ఆనందహేతువు కాదు. అయాచితంగా లాభం వచ్చినప్పుడు మీనమేషాలు లెక్కపెట్టకుండా ఏ వ్యక్తి ఊరుకొనగలడు? తర్జన భర్జన జరిగిన మీదట బంక్ యజమాని ఉద్దేశం ఊరివారందరికీ అవగతం కాక పోలేదు—

ఈలోగా బంక్ దగ్గర వ్యాపారం మహా అధికంగా పెరిగింది. మొదట కార్లమీద వచ్చేవారు, పెట్రోలు కొనుక్కొని గాలిని ఊరికే తినేవారు. తరువాత అడపా తడపా కేవలం గాలి కోసము వచ్చేవారు. ఆ తరువాత పెట్రోలుకోసం పూర్తిగా మానివేశారు. ప్రత్యేకంగా వాయుపూరణానికే వచ్చేవారు.

ఇప్పుడు ఊరిలో ఎవరైనా ఉల్పాగా ఎవరి సొమ్మయినా నిర్విచారంగా నిరంతరం తింటూ ఉంటే "రామయ్యబంక్‌లో గాలి తినేమనిషోయ్" అంటారు.

ఆ బంక్ యజమాని పేరు రామయ్య.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Madras
& pub ished by V. KALIDAS, at 12, Thambu Chetty Street